పత్రికా ప్రకటన

**ఐఎస్ఓ 13485 పురస్కారాన్ని అందుకున్న ఎల్ వి ప్రసాద్ లోని స్క్లెరల్ మరియు ప్రోజ్ తయారుచేసే లాబ్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 11, 2019:** భారతదేశ ప్రముఖ పరిశోధనా మరియు బోధనా కంటి ఆసుపత్రి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) తయారుచేసిన బోస్టన్ సైట్ స్క్లెరల్ మరియు ప్రోజ్ (ప్రోస్థటిక్ రీప్లేస్మెంట్ ఆఫ్ ది ఆక్యులర్ సర్ఫేస్ యికోసిస్టం) లెన్సులకు బ్రిటిష్ స్టాండర్డ్స్ ఇన్స్టిట్యూట్ (బిఎస్ఐ) సమీక్ష తరువాత ఐఎస్ఓ 13485:2016 సర్టిఫికేషన్ అందుకున్నది. ఈ ఐఎస్ఓ సర్టిఫికేషన్ వైద్య పరికరాల పరిశ్రమకు ప్రత్యేకమైన ప్రస్తుత ప్రపంచ నియంత్రణా అవసరాలను ఎల్విపిఇఐ నాణ్యత నిర్వహణా వ్యవస్థ తీర్చగలదని నిర్ధారిస్తుంది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ **ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ స్థాపకులు మరియు అధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎస్ రావు** "ఇతరత్రా చికిత్స చేయలేని అనేక కార్నియా సమస్యలతో బాధపడుతున్నవారికి ఈ ప్రత్యేక రకం కాంటాక్ట్ లెన్సులు ఉపశమన వాగ్దానాన్ని అందిస్తాయి," అన్నారు.

అవసరమున్న వారందరికీ అత్యుత్తమ మరియు సమానమైన నేత్ర సంరక్షణనందించాలానే ఎల్విపిఇఐ దృష్టికి నాణ్యతకై నిబద్ధత ప్రధానమైనది. ఎల్విపిఇఐ నిబద్ధతకు ఐఎస్ఓ 13485 సర్టిఫికేషన్ ఒక రుజువు మరియు అభివృద్ధి మరియు వాణిజ్యీకరణకు కఠినమైన మరియు ప్రమాద-ఆధారిత విధానాన్ని ప్రతిబింబిస్తుంది.

మారుమూల ప్రాంతాలలోని రోగులకు ఈ ప్రత్యేక లెన్సుల అందుబాటును పెంచాలనే ఉద్దేశ్యంతో, బోస్టన్ ఫౌండేషన్ ఫర్ సైట్ భాగస్వామ్యంతో 2017లో ఎల్విపిఇఐ బోస్టన్ సైట్ స్క్లెరల్ మరియు ప్రోజ్ లెన్స్ తయారుచేసే సౌకర్యాన్ని స్థాపించింది. ఈ సౌకర్యం భారతదేశమంతటిలో 1,500కు పైగా రోగులకు సేవలనందించింది. త్వరలో దక్షిణ-ఆసియా మరియు మధ్య-తూర్పు ఆసియాలోని రోగులకు సేవలను అందించడం ప్రారంభిస్తుంది.

"భాగస్వామిగా ఎంపికవడానికి మరియు వ్యవస్థలను ఉపయోగించి ప్రపంచ నాణ్యతను అందించడానికి ఎల్విపిఇఐకు సహాయపడటానికి బిఎస్ఐ గౌరవప్రదంగా భావిస్తున్నది. ఒక పెద్ద కారణానికి ఒక చిన్న విధంగా మేము సహకరిస్తున్నందుకు సంస్థ మానవీయతా ఉద్దేశ్యం మా సేవను మరింత ముఖ్యమైనదిగా చేస్తున్నది. " అన్నారు **బిఎస్ఐ గ్రూప్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వెంకటరామ్ అరబోలు.**

ఇతర ఉపయోగాలతోపాటు స్క్లెరల్ లెన్సులు సాధారణంగా స్టీవెన్స్-జాన్సన్ సిండ్రోం, కెరాటోకోనస్, కార్నియా గ్రాఫ్ట్స్, రసాయనిక మరియు థర్మల్ కాలినగాయాలు, మరియు ఆక్యులర్ పెంఫిగోయిడ్ ఉన్న రోగులలో ఉపయోగానికి ప్రసిద్ధి చెందాయి. అయినప్పటికీ, స్క్లెరల్ లెన్సుల పెరుగుతున్న ప్రాధాన్యత వాటిని స్యోగ్రెన్స్ సిండ్రోం, ఆటోఇమ్యూన్

LVPEI
So that all may see
L V Prasad Eye Institute

వ్యాధులు, దీర్ఘకాల గ్రాఫ్ట్-వర్సెస్-హోస్ట్ వ్యాధి, పోస్ట్-లాసిక్ డ్రై ఐ, మరియు క్రమరహిత అస్టిగ్మాటిజంవలన వచ్చిన తీవ్రమైన పొడికళ్ళున్న చాలామంది రోగులలో వాటి వాడకానికి దారితీసింది.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చి ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 19 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 180 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా శ్రీదేవి యడవల్లి

హెడ్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్,

ఫోన్: +91 040 23547254, +91 040 68102444; Mobile: +91 9849171895

ఈమెయిల్:: ysreedevi@lvpei.org వెబ్-సైట్: www.lvpei.org